RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్
సంపుటి : 3, సంచిక : 292

ఆదివారం
అక్టోబర్ 26, 2025

పేజీలు : 4
వెల : రూ.3-00



## జూబ్లీహిల్స్ ప్రజలు మళ్లీ మోసపోవద్దు..!

2లో..

# కవిత.. 'జనం బాట'



- ఇందూరు నుంచి షురూ
- సామాజిక తెలంగాణ రావాలి
- ఉద్యమకారులకు పెన్షన్ వచ్చే వరకు పోరాటం
- అమరుల కుటుంబాలకు క్షమాపణలు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**వేద న్యూస్, నిజామాబాద్:**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రజల కష్టసుఖాలు తెలుసుకోవడం కోసం రూపొందించిన తన కార్యక్రమం "జాగృతి జనం బాట" ను నిజామాబాద్ జిల్లా నుంచే శనివారం ఉత్సాహంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం కృషి చేయడమే.. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల ప్రజలతో తన అనుబంధాన్ని మరింత పెంచుకునే దిశగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. నిజామాబాద్ జిల్లా ప్రజల ఆదరాభిమానాలు, వారి పట్ల తనకున్న గౌరవం కారణంగానే ఈ కార్యక్రమానికి తొలి ప్రాధాన్యత ఇక్కడి నుంచే ఇవ్వడం సరైనదిగా భావించినట్లు కవిత తెలిపారు. కార్యక్రమం ద్వారా క్షేత్ర స్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకోవాలని ఆమె చెప్పారు.

**- నిజామాబాద్ తో ప్రత్యేక అనుబంధం**

నిజామాబాద్ జిల్లాతో తనకున్న ప్రత్యేక అనుబంధాన్ని ఈ సందర్భంగా కవిత స్పష్టంగా తెలియజేసారు. నిజామాబాద్ జిల్లా తనకు కేవలం మెట్టినిల్లు మాత్రమే కాదని, తన రాజకీయ జీవితానికి పునాది వేసిన ప్రాంతమని ఆమె చెప్పారు. ఈ జిల్లా ప్రజలు చూపిన



అభిమానం కారణంగానే ఎంపీగానూ, ఆ తర్వాత ఎమ్మెల్సీగానూ తనకు అవకాశం ఇచ్చి, ప్రజా సేవలో తన ప్రస్థానానికి శ్రీకారం చుట్టిన జిల్లా ఇదేనని ఆమె స్పష్టం చేసింది. అందుకే, ప్రజల మధ్యకు వెళ్లే ఈ ముఖ్యమైన కార్యక్రమాన్ని తనకు ఇంతటి రాజకీయ గుర్తింపు ఇచ్చిన జిల్లా నుంచే ప్రారంభించడం పట్ల ఆమె తన మనసులోని సంతోషాన్ని వ్యక్తపరిచింది. తన కార్యక్రమానికి వచ్చిన విశేష స్పందన పట్ల కవిత మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపింది. ఈ పర్యటన సందర్భంగా నిజామాబాద్ జిల్లా ప్రజలు చూపిన ఉత్సాహం, అభిమానం తనను ఎంతగానో అక్కున చేర్చుకున్నాయని ఆమె పేర్కొంది. ఈ స్వాగతం తనపై మరింత బాధ్యతను పెంచిందని, ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయడానికి ఇది తనకు స్ఫూర్తినిచ్చిందని వివరించింది. ఈ స్వాగత కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న ఆడబిడ్డలకు, అన్నదమ్ములకు,

మిగతా 3వ పేజీలో..



## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి రాజనర్సింహా

**వేద న్యూస్, డెస్క్:**

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సంగారెడ్డి జిల్లా కంది మండలం లో హరే కృష్ణ మూవ్మెంట్ అద్వర్యంలో ఎంతో ప్రతిష్ట్మాకంగా నిర్మిస్తున్న హరే కృష్ణ కల్చరల్ సెంటర్ నిర్మాణంలో భాగంగా నిర్వహించిన మహా నరసింహ హోమము , గర్భాలయ యంత్ర స్థాపన పూజ కార్యక్రమము లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ ఎంతో ప్రతిష్ట్మాకంగా నిర్మిస్తున్న హరే కృష్ణ కల్చరల్ సెంటర్ లో రాధా కృష్ణ విగ్రహాలను ప్రతిష్టించి సనాతన ధర్మ మహోన్నత సంస్కృతిక వారసత్వాన్ని , విలువలను ప్రాచుర్యం లోకి తేవటానికి అద్భుత అధ్యాత్మిక సంస్కృత కేంద్రంగా నిలుస్తుందని మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా అక్షయ పాత్ర ఫౌండేషన్ ఆద్వర్యం లో 3 కొత్త ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ వాహనాలను జెండా ఊపి మంత్రి దామోదర్ రాజనర్సింహా, ఛైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డితో కలసి ప్రారంభించారు. అనంతరం అక్షయ పాత్ర ఫౌండేషన్ నిర్వహిస్తున్న అతిపెద్ద కిచెన్ ను పరిశీలించారు. ఆధునిక వంట గదులను , స్నాక్స్ ,ఆటోమేటిక్ కూరగాయల వాషింగ్ , కటింగ్ మెషిన్ లను పరిశీలించారు.

## నిరుద్యోగులకు ఉపాధి కల్పనకై దృఢ సంకల్పంతో ఉన్నాం



- మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

**వేద న్యూస్, సూర్యాపేట ప్రత్యేక ప్రతినిధి :**

నిరుద్యోగులకు ఉపాధి కల్పనకై కాంగ్రెస్ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖమంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు ప్రవైట్ రంగంలోనూ ఉపాధి కల్పించేందుకే ఈ మేఘా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. అందులో భాగంగానే ముందెన్నడూ లేని రీతిలో ప్రప్రథమంగా మారు మూల ప్రాంతం హుజుర్నగర్ లో మేఘా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. పరిశ్రమల శాఖాకు అనుబంధంగా ఉన్న డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ ఆఫ్

మిగతా 3వ పేజీలో..

## ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుంది

- అభివృద్ధి ఆధారంగానే ఓట్లు అడుగుతున్నాం
- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

**వేద న్యూస్, హైదరాబాద్ :**



తెలంగాణలో అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగానే తమ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "మేము చేస్తున్న అభివృద్ధిని చూపించే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి

మిగతా 4వ పేజీలో..

## మహిళా శక్తి దిశగా మరో ముందడుగు

- సీతక్క చేతుల మీదుగా కొత్త నియామకాలు
- మహిళా శిశు సంక్షేమ శాఖలో 181 కొత్త సూపర్వైజర్ల నియామకం
- మంత్రి సీతక్క చేతుల మీదుగా నియామక పత్రాల అందజేత

**వేద న్యూస్, హైదరాబాద్ :**

రాజేంద్రనగర్‌లోని టీజీఐఆర్డీ ప్రాంగణంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీజీపీఎస్సీ ద్వారా ఎంపికైన 181 మంది గ్రేడ్ వన్ సూపర్వైజర్లకు నియామక పత్రాలను మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సీతక్క, మెన్ కార్పొరేషన్



మిగతా 3వ పేజీలో..

# ములుగు సర్కిల్ పై జాప్యం..?

- వేద న్యూస్ కథనంతో కదిలిన ఫైల్
- రెండు నెలలు కావస్తున్న వేరు కానీ సర్కిల్..
- దృష్టి సారించని సిఎండి..?
- తూతూ మంత్రంగా కమిటీ..

**వేద న్యూస్, ములుగు:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ములుగు సర్కిల్ ఏర్పడి విద్యుత్ కష్టాలు నుండి ప్రజలను బయటపరేస్తారని ములుగు ప్రజలు అనుకున్నప్పటికీ అధికారులు మాత్రం స్పందించడం లేదు. టీజీ ఎన్పీడీసీఎల్ కింద 17 జిల్లాలు ఉన్నప్పటికీ 16 సర్కిల్ మాత్రమే ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి సీతక్క చొరవతో ములుగు సర్కిల్ ఏర్పాటు కు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. దానికి కావాల్సిన సిబ్బందిని ఏర్పాటు చేయడానికి ఇప్పటికే కొన్ని పోస్టులను ప్రభుత్వం కేటాయించింది. గత నెల ఒకటవ తేదీన ప్రత్యేక ములుగు సర్కిల్ ను ఏర్పాటు చేయాలని కమిటీ వేసి నెల రోజుల్లో ములుగు సర్కిల్ ఏర్పాటు చేసేందుకు సిఎండి జీవో జారీ చేశారు.

**- వేద న్యూస్ కథనంతోతో కదిలిన ఫైల్**

దీనిపై గత నెల 22వ తేదీన వేద న్యూస్ లో ప్రత్యేక కథనం ప్రచురించడంతో అప్పటివరకు ఎలాంటి చొరవ తీసుకొని కమిటీ సిబ్బంది ప్రత్యేక ములుగు సర్కిల్ ఏర్పాటు కోసం కమిటీ సభ్యులు దానిపై దృష్టి సారించారు. అయితే నెల రోజుల్లో కావలసిన పని రెండు నెలలు కావస్తున్నప్పటికీ యూనియన్లు కమిటీ సభ్యులు ఒక తాటిపై రాకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు సర్కిల్ ఏర్పాటు పనులు ఆగిపోయాయి. కమిటీ ములుగు, భూపాలపల్లి సర్కిల్ కు పోస్టులను కేటాయించడంలో కొంతమంది మాటలు



వేద న్యూస్
తెలుగు దినపత్రిక
2025-09-23
https://epaper.vedhanews.in/

మేమింతే..!?

- సీతక్క ఇలాకాలో గిదీ పరిస్థితి..!
- మంత్రి, సీఎండీ ఆదేశాలూ పక్కనపెట్టేస్తాం?
- విద్యుత్ శాఖ అధికారుల పనితీరుపై ప్రశ్నలు
- ములుగు సర్కిల్ ఆఫీసుకు మోక్షమెప్పుడో?
- మినిస్టర్ చొరవతో ప్రత్యేక ములుగు సర్కిల్‌కు సర్కారు ఉత్తర్వులు
- నెల రోజుల్లో ఉద్యోగుల విభజన చేయాలని సీఎండీ ఆదేశం
- ఇందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు..22 రోజులు గడుస్తున్నా ముందుకు కదలని ఫైల్!

వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి:

విద్యుత్ శాఖ అధికారుల పనితీరుపై ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.! స్వయంగా మంత్రి ప్రత్యేకంగా కృషి చేసి, చొరవ తీసుకుని రాష్ట్ర సర్కారు నుంచి ఉత్తర్వులు జారీ అయ్యేలా చేసినా, సంబంధిత శాఖ సీఎండీ ఉద్యోగుల విభజనకు డెడ్‌లైన్ విధించినా సదరు పనులకు సంబంధించిన ఫైల్ ముందుకు కదలడం లేదనే విశ్వసనీయంగా తెలుస్తున్నది. కరెంటు డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టుగా కనిపిస్తున్నదనే ఆరోపణలు వినబడుతున్నాయి.

- ప్రత్యేక పాలన ఆఫీసుకు అనుమతులు

రాష్ట్రంలో జిల్లాల విభజన జరిగినా ములుగు జిల్లాకు ప్రత్యేక విద్యుత్ పరిపాలన భవనం లేకపోవడంతో విద్యుత్ పరిపాలన మొత్తం భూపాలపల్లి జిల్లా నుంచే కొనసాగేది. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్థానిక మంత్రి సీతక్క ఎంతో కృషి చేసి, ప్రత్యేకంగా చొరవ తీసుకుని.. ప్రత్యేక విద్యుత్ పరిపాలన కార్యాలయాన్ని ములుగులో ఏర్పాటు చేయాలని రాష్ట్ర సర్కారు నుంచి అనుమతులు తీసుకొచ్చారు. నూతన ములుగు సర్కిల్ ఉద్యోగుల భర్తీ కోసం కొత్త ఉద్యోగాలను సృష్టించడంలో కీలక పాత్ర పోషించారు.

- గింత నిర్లక్ష్యమా?

ఈ క్రమంలో కొత్త సర్కిల్, డివిజన్లలో ఉద్యోగుల విభజన ప్రక్రియ నెల రోజుల్లో పూర్తి చేయాలని సీఎండీ వరుణ్‌రెడ్డి ఈ నెల 1న ఉత్తర్వులు జారీ చేశారు. దీనికి సంబంధించిన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో సీఈ హెచ్‌ఆర్డీ (టీజీఎన్పీడీసీఎల్ వరంగల్)ని చైర్మన్‌గా, భూపాల పల్లి ఎస్ఈ, భూపాలపల్లి డీఈ, ములుగు డీఈ, భూపాలపల్లి ఏవోలను కమిటీ సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరు నెల రోజుల్లో డివిజన్లు, సర్కిళ్లు ఫార్మ్ చేసి నివేదికను కార్పొరేట్ ఆఫీస్‌కు పంపాలని స్పష్టం చేశారు. ఉత్తర్వులు వచ్చి 22 రోజులు గడుస్తున్నా ఇంత వరకు దానిపైన ఎలాంటి చర్యలు తీసుకోలే దని తెలుస్తున్నది. విశ్వసనీయ సమాచారం మేరకు ఇంతవరకు సదరు పనులకు సంబంధించిన ఒక్క ఫైల్‌పై కూడా కదలిక లేదని సమాచారం. దీంతో విద్యుత్ శాఖ ములుగు సర్కిల్ ఆఫీసు ఏర్పాటుకు మోక్షం ఎప్పుడు లభిస్తుందోననే చర్చ జరుగుతున్నది.

-సీఎండీ ఉత్తర్వులే బేఖాతరు?

మినిస్టర్ సీతక్క తన జిల్లాలో విద్యుత్ పరిపాలన భవనం ఉండాలని, తన జిల్లా ప్రజలు వేరే జిల్లాకు వెళ్లి తమ సమస్యలను చెప్పుకోవలసిన దుస్థితి రావద్దని ఎంతో కృషి చేసి ప్రత్యేక ములుగు సర్కిల్‌ను ఏర్పాటు చేస్తే, ఇందుకు సంబంధించిన పనులు చేయాల్సిన కమిటీ సభ్యులు దీనిపైన తమ వంతుగా ఎలాంటి తగు చర్యలు తీసుకోలేదని తెలుస్తున్నది. స్వయంగా సీఎండీ ఇచ్చిన ఉత్తర్వులనే కొంతమంది ఉద్యోగులు బేఖాతరు చేస్తున్నారని వారి కార్యాలయంలో చర్చలు సాగుతున్నాయి. మరో వారం రోజులతో నెల రోజుల గడువు ముగుస్తుంది. నెల రోజుల్లో పూర్తి చేయాల్సిన విధించిన డెడ్‌లైన్ కంప్లీట్ కానుంది. కాగా, మిగిలి ఉన్న ఈ వారం రోజుల్లో కొత్త సర్కిల్, డివిజన్లు ఏర్పాటు చేసి సిబ్బందిని బైఫర్‌కెట్ చేసి కొత్త డివిజన్, సర్కిళ్లలో పోస్టింగులు ఇచ్చి పంపిస్తారా..? లేదా 'మేమింతే' అన్నట్టుగా మంత్రి సీతక్క కృషినే కాకుండా స్వయంగా సంబంధిత శాఖ సీఎండీ ఆదేశాలను సైతం పట్టించుకోకుండా విద్యుత్ శాఖ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తారా? అనేది వేచి చూడాలి..

విని డిసిషన్ తీసుకోలేక జాప్యం చేస్తున్నారని భూపాలపల్లి జిల్లా సర్కిల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది.

**- యూనియన్ల ఎంట్రీ..!**

వేద న్యూస్ లో ప్రచురితమైన తర్వాత కదిలిన అధికారులు రెండుసార్లు సర్కిల్ ఏర్పాటు కోసం హనుమకొండలోని ప్రధాన కార్యాలయానికి వచ్చినప్పటికీ కమిటీ ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో కార్పొరేట్ ఆఫీస్ వాళ్లు ఎన్ ఓసి ఇవ్వలేకపోయారు. కమిటీ భూపాలపల్లి సర్కిల్ కు, ములుగు సర్కిల్ కు పోస్టులను కేటాయించి అందులో డివిజన్ల పోస్టులు కూడా నిర్ణయించవలసి ఉంటుంది. దీనిపై తుది నిర్ణయం కమిటీ

మిగతా 3వ పేజీలో..

## దళితుల ఆత్మగౌరవ పోరాటం చేపడతాం



- నవంబర్1న లక్షలాది మందితో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

**వేద న్యూస్, హన్మకొండ:**

దేశ రాజధానిలో, అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరిగితే ఇంకా కేసులు ఎందుకు

మిగతా 3వ పేజీలో..

# భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**వేద న్యూస్, వరంగల్:**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమం ద్వారా రైతులు సకాలంలో తమ భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకునేలా చొరవ చూపాలని, దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటనే ఆర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శనివారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డి ఆర్ ఓ విజయలక్ష్మి తో కలసి వర్ధన్నపేట తహసిల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు మండలంలోని తహసిల్దార్, ఇతర సిబ్బందితో భూభారతి అమలుపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు ? ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి? ఎంత మందికి నోటీసులు ఇచ్చారు? క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా..? లేదా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**– క్షేత్రస్థాయి పరిశీలన**

నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్టయితే అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని వెంటనే నోటీసులు జారీ చేస్తూ క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ.. వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేసి సకాలంలో సర్టిఫికెట్ల ప్రజలకు అందజేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎం ఎల్ యస్ పాయింట్ ద్వారా ప్రజలకు బియ్యం, నిత్యావసర సరుకులు వంటివి సరైన నాణ్యతతో, సరైన బరువుతో సరఫరా అవుతున్నాయో లేదో ఆకస్మికంగా తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని డి ఎస్ ఓ, పౌర సరఫరాల డిఎం, తహశీల్దారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో తహశీల్దార్ విజయ్ సాగర్, నాయబ్ తహసీల్దార్ వినయెందర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాట్రపల్లి లో పశువైద్య శిబిరం

**వేద న్యూస్,శాయంపేట:**



శాయంపేట మండలంలోని కాట్రపల్లి గ్రామంలో పశువులకు స్థానిక పశువైద్యాధికారి డా.ఏం. సునిల్ , ప్రజ్వాల్ సంస్థ సంయుక్తంగా గ్రామంలోని నూట ఐదు తెల్లజాతి పశువులకు ,నల్లజాతి అరవై పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. అనంతరం ప్రజ్వాల్ సంస్థ ప్రతినిధి డి. రవిచందర్ మాట్లాడుతూ మూగజీవాలు వాటి బాధలను చెప్పలేవని ముందుగానే రైతులు నివారణకు టీకాలు వేయించి మూగజీవాలను రక్షించు కోవాలని వారు తెలిపారు.రైతులు ఆర్థికంగా నష్టపోకుండా జాగర్త పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది సి.హెచ్ రమేష్ బాబు , వి ఎల్ ఓ పి. రవి , జే వి వో ఎన్. సదానందం, గ్రామ రైతులు వంకుడోతు దన్ సింగ్ ,వంకుడోతు బాబూసింగ్, మీసరాగ%శీ%డ్ల స్వామి, మీసరాగాండ్ల సంపత్ ,జనగాం మొగిలి, పెద్దపల్లి పాణి ,ఒంటెరు ప్రసాద్ ,నవయుగ సొసైటీ డైరెక్టర్ ఒంటెరు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలకు ఫెన్సింగ్ లు ఏర్పాటు చేయండి

**వేద న్యూస్, వరంగల్ :**



ప్రభుత్వ స్థలాలు ఆక్రమణ లకు గురికాకుండా ఫెన్సింగ్ (కంచెలు) ఏర్పాటు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులకు సూచించారు. శనివారం నగర పరిధి లోని గొర్రెకుంట కీర్తినగర్ కోటిలింగాల ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి శానిటేషన్ తో పాటు టౌన్ ప్లానింగ్ కు చెందిన అంశాలను పరిశీలించి సమర్థవంతంగా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సానిటేషన్ ఇన్స్పెక్టర్లతో పాటు ప్రభుత్వ స్థలాలకు సంబంధించిన ఓపెన్ స్పేస్ ల గుర్తింపు కీర్తినగర్ ప్రాంతం లో మినీ సెకండరీ ట్రాన్స్ఫర్ స్టేషన్ (నవీకరించిన క్యాంపాక్టర్ కు స్వచ్ఛ ఆటో నుండి నేరుగా చెత్త ను డంప్ చేసుకొని వెళ్ళడం)ను పరిశీలించి మాట్లాడుతూ చెత్త నేరుగా సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ కు తరలించకుండా ఇంధనాన్ని సమయాన్ని ఆదా చేయడానికి మినీ సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రభుత్వ స్థలాలకు సంబంధించిన ఓపెన్ స్పేస్ లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు సూచనలు చేస్తూ ప్రభుత్వానికి చెందిన ఓపెన్ స్పేస్ లను గుర్తించాలని అవి ఆక్రమణలకు గురికాకుండా వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ఓపెన్ స్పేస్ లో బయో కంపోస్ట్ యూనిట్ ఏర్పాటు చేయాలని ముఖ్య ఆరోగ్యాధికారికి సూచించారు. గొర్రెకుంట ప్రాంతం లో పర్యటించిన క్రమం లో ఆక్రమణలను గమనించిన కమిషనర్ వాటిని తొలగించాలని ఇదే ప్రాంతం లో మరో చోట రోడ్డు ను ఆక్రమించడాన్ని పరిశీలించి ఆ ప్రాంతం లో డ్రైనేజీ నిర్మించాలని అధికారులను ఆదేశించారు. కీర్తినగర్ లో 4 ఓపెన్ స్పెసెస్ లలో ఇప్పటికే 2 ప్రాంతాల్లో ఫెన్సింగ్ చేసినందున మిగతా ప్రాంతాలకు వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఎంహెచ్ ఓ డా.రాజేష్, ఈఈ సంతోష్ బాబు, ఏసిపి శ్రీనివాస్ రెడ్డి, డిఈ సతీష్, టిపిఎస్ శ్రీకాంత్, టిపిబిఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కర పత్రం ఆవిష్కరణ

**వేద న్యూస్, శాయంపేట:**



శాయంపేట మండల కేంద్రంలోని చేనేత సహకారం సంఘం ఆవరణలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి కుల బాంధవుల కార్తీక మాస సామూహిక వనభోజనం మహొత్సవం కర పత్రం ఆవిష్కరించినారు. అనంతరం తెలంగాణ ప్రాంత పద్మశాలి మండల అధ్యక్షుడు వంగర సాంబయ్య మాట్లాడుతూ వచ్చే నెల 09 వ తేదీన ఉదయం 9 గంటలు నుండి సాయంత్రం 6 గంటల వరకు గణపతి పూజ, పుణ్యవచనం, నవగ్రహ పూజ, మార్కండేయ పూజ, గాయత్రి పూజ,హొమం భద్రావతి బావనా ఋషి స్వామి పూజ, గాయత్రి పూజ, దాత్రి నారాయణపూజ , శివాభిషేకం,ఆశీర్వచనం, మంగళహారతి, మండవ ఉద్వాసన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.శాయంపేట మండలంలోని పద్మశాలి కుల బంధువులందరూ కుటుంబ సభ్యులతో ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం, కిట్స్ కాలేజీ ఎదురుగా హసన్పర్తి ప్రాంగణానికి హాజరై సామూహిక వనభుజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దిడ్డి రమేష్ ,పత్తి శీను,శాయంపేట మండల కార్యదర్శి సామల ధనుంజయ్ ,శాయంపేట గ్రామ అధ్యక్షుడు బాసని ప్రకాష్ ,కార్యదర్శి మంత్రి రమేష్ బాబు,శాయంపేట మండల మహిళా అధ్యక్షురాలు భాసాని శాంత ,చేనేత సహకార సంఘం అధ్యక్షులు మామిడి శంకర్ లింగం, కొండ ముకుందం, బూర లక్ష్మీనారాయణ ,చిందం రవి, దిడ్డి ప్రభాకర్ ,రంగు ఐలు మల్లు ,సాంబారి జనార్ధన్, వల్పదాసు చంద్రమౌళి ,బాసని నవీన్ ,తుమ్మ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా నాగుల చవితి వేడుకలు

**వేద న్యూస్,శాయంపేట:**



శాయంపేట మండల కేంద్రంలోని అతి పురాతనమైన ఆరు శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయం లో ఉన్న నాగేంద్ర స్వామి గుడిలో శనివారం నాగుల చవితి వేడుకలు వైభవంగా నిర్వహించారు. దేవాలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి నాగదేవత విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించినారు. దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి రాజమణి దంపతులు పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టలో పాలు పోసి నాగదేవతలను తమ కోరికలు నెరవేర్చాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భాసని రమేష్, ధనలక్ష్మి, శివ, నాగరాజు ,మహిళల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలకు సైన్స్ మెటీరియల్ అందజేత

**వేద న్యూస్, చొప్పదండి :**




చొప్పదండి మండలంలోని జడ్పీహెచ్ఎస్ రుక్మాపూర్ పాఠశాలకు 15 వేల విలువ గల సైన్స్ మెటీరియల్ రుక్మాపూర్ గ్రామస్తులు మరియు పూర్వ విద్యార్థి అయిన ముద్దసాని రాజేందర్ సాఫ్ట్వేర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మనపల్లి విద్యాసాగర్ రావు కి అందజేశారు. అనంతరం ముద్దసాని రాజేందర్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. తాను మొదటి నుండి మొదటి ర్యాంకు సాధిస్తూ ఉచిత విద్యను పొందానని కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. తను అందజేసిన సైన్స్ మెటీరియల్ ను సద్వినియోగపరచుకోవాలని తెలియజేస్తూ భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధి కొరకు ఇంకా కృషి చేస్తానని ఆర్థిక సహాయం అందజేస్తానని తెలియజేశారు. అనంతరం పాఠశాల సిబ్బంది ముద్దసాని రాజేందర్ ని శాలువాతో సన్మానించారు. పలువురు ఉపాధ్యాయులు అభినందనలు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మలపల్లి విద్యాసాగర్ రావు, శ్రీధర్, శ్రీవాణి, అంజయ్య, సురేందర్, శారద, మల్లికార్జున్, ఉమాదేవి, జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్, సిఆర్పి సురేందర్, సోషల్ వర్కర్ కుమార్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**వేద న్యూస్, చొప్పదండి :**

మండలంలోని రుక్మాపూర్, అర్నకొండ, చొప్పదండి గ్రామాల్లో ప్రాథమిక సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను మరియు కొలిమికుంట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడంతో పాటు చొప్పదండి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులు అధికారులతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద చొప్పదండి మున్సిపాలిటీకి పలు అభివృద్ధి పనుల నిమిత్తం 15 కోట్ల రూపాయల నిధులు కొలిమికుంట గ్రామం నుండి మల్లన్నపల్లె మల్లన్న దేవస్థానం వరకు బిటి రోడ్డు నిర్మాణానికి 3.30 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు చొప్పదండి మండల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కి శాలువా కప్పి సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ప్రజలు మళ్లీ మోసపోవద్దు..!

**– జూబ్లీహిల్స్ నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం – బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**వేద న్యూస్, హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని ఆయన చెప్పారు. “మోసాన్ని మోసంతోనే జయించాలి” అని కేటీఆర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు తోట మహేష్ ముదిరాజ్, తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తోట మహేష్‌తో పాటు ఆయన అనుచరులకు కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏవీ వాస్తవం కాలేదని, పేదల ఆశలు దెబ్బతిన్నాయని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజల కష్టాలు తగ్గాయని, ఉచిత మంచినీళ్లు, బస్తీ దవాఖానాలు, రూ.5 భోజనం, పింఛన్లు, రంజాన్ తోఫా వంటి అనేక పథకాలు అమలు చేశామని కేటీఆర్ గుర్తుచేశారు. ఇప్పుడేమో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను బకాయిలతో ముంచేసిందని, వృద్ధులు, రైతులు, మహిళలు అందరిని మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.



“మేం మోసపోయాం...కానీ ఇప్పుడు జూబ్లీహిల్స్ ప్రజలు మోసపోవద్దు. అందుకే మేం కూడా జూబ్లీహిల్స్‌కు వచ్చి ప్రచారం చేస్తామని గ్రామల నుంచి రైతులు, ప్రజలు చెబుతున్నారు” అని ఆయన తెలిపారు. ప్రజల నిజమైన అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తేవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణలోని పేదవారు, కార్మికులు, రైతులు అందరూ జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారని, జైత్రయాత్ర ఇక్కడి నుంచే ప్రారంభమవుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. వచ్చే నెల 11న జరిగే పోలింగ్‌లో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరుతూ, “మీ ఓటు తెలంగాణ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. కేసీఆర్ పాలనలో సాధించిన అభివృద్ధిని కాపాడుకుందాం” అని ఆయన పిలుపునిచ్చారు.

# మంద కృష్ణను కలిసిన మాజీ జెడ్పిటిసి

**వేద న్యూస్, శాయంపేట:**



పద్మశ్రీ పురస్కార గ్రహీత, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ను శనివారం హరిత హోటల్ హనుమకొండ నందు మర్యాదపూర్వంగా మాజీ జెడ్పిటిసి వంగల నారాయణరెడ్డి కలిసారు. ఈ సందర్భంగా వంగల నారాయణరెడ్డి ఇటీవల భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతుల మీదుగా అత్యంత ప్రతిష్టాత్మక పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న మందకృష్ణ మాదిగ ను ప్రత్యేకంగా శాలువాతో సత్కరించి, పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా వంగల నారాయణరెడ్డి మాట్లాడుతూ సామాజిక న్యాయంతో పాటు ఎస్సీ వర్గీకరణలో ఆయన చేసిన కృషిని వారు ఎంతగానో కొనియాడారు.ఎస్సీ వర్గీకరణ ఉద్యమ ప్రస్థానంతో పాటు ఎమ్మార్పీఎస్ చేపట్టిన ఉద్యమంలోని కీలక ఘట్టాలను, ఎదురైన సవాళ్లను, గత అనుభవాలను మంద కృష్ణ మాదిగ గారు ప్రస్తావిస్తూ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శాయంపేట మాజీ ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్, ఎంఎస్పి శాయంపేట మండల అధ్యక్షులు మామిడి భాస్కర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేలకుఒరిగిన వరి రైతులను ఆదుకోవాలి

**వేద న్యూస్,నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి:**

వేములపల్లి మండలంలో ఇటీవల కాలంలో వర్షాల నేపథ్యంతో నేలకు ఒరిగిన వరి పంట రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్ట మల్లేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఉదయం శెట్టిపాలెం గ్రామంలో వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అకాల వర్షాలతో వరి పంట చేతికందక రైతులకు కన్నీళ్లే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి లక్షల ఖర్చు పెట్టి పండించిన పంటకు చేతికందకపోవడంతో కన్నీళ్లే మిగిలాయి అన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన కటుకూరి వేణు 9 ఎకరాల భూమి కౌలుకు తీసుకొని వరి పంటకు సాగు చేసి చేతికి దశలో అకాల వర్షంతో పూర్తిగా వరి పంట నేలమట్టం అయిందని పేర్కొన్నారు. ఆయన కుటుంబాన్ని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అంతేకాకుండా కౌలు రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అకాల వర్షంతో పూర్తిగా తడిసి ముద్దయిన ధాన్యానికి ప్రభుత్వం వెంటనే ఐకెపి కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని కోరారు. పూర్తిగా నేలకు ఒరిగిన వరి రైతులకు ఎకరాకు 40000 రూపాయలను నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపంగా సైదులు, నక్క శ్రీధర్, బోయ సైదులు,వీరస్వామి, రాములు,వెంకన్న, నాగయ్య అశోక్



రెడ్డి అశోక్ రెడ్డి నాగిరెడ్డి, రవి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కవిత 'జనం బాట'

ఘన స్వాగతం పలికిన యువతకు ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలి యజేసింది. నిజామాబాద్ ప్రజల ఆప్యాయత తనను ఎప్పుడూ ముందుకు నడిపిస్తుందని ఆమె ప్రకటించింది. ఈ కార్యక్రమం ద్వారా సేకరించిన సమాచారం ప్రభుత్వ విధానాల రూపకల్పనలో కీలకపాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది.

**– అమరులకు రూ.కోటి ఇవ్వాలి**

'జనం బాట' కార్యక్రమానికి నిజామాబాద్ బయలుదేరే ముందు గన్ పార్క్ వద్ద అమరులకు నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో అనేక మంది అమరులయ్యారనీ, వారి త్యాగాలతో తెలంగాణ సాధించుకున్నామని చెప్పారు. ఏ ఆశయాల కోసం వారు అమరులయ్యారో వాటిని ఎంత వరకు సాధించుకున్నామో ఆలోచించు కోవాలన్నారు. పేగులు తెగేదాక కొట్లాడిన ఉద్యమ కారుల పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందో కూడా ఆలోచించుకోవాలనీ పేర్కొన్నారు. తెలంగాణ కోసం 1200 మంది అమరు లయ్యారని మనమే అసెంబ్లీ లో చెప్పామనీ కాని, వారికి ఇవ్వాల్సిన గౌరవం, వారి కుటుంబాలకు ఇవ్వాల్సినంత గౌరవం ఇవ్వలేదనీ చెప్పారు. ప్రతి కుటుంబానికి రూ. 10 లక్షలు, ఉద్యోగం ఇస్తామని చెప్పాంమనీ , కానీ 580 మందికి మాత్రమే ఇచ్చాం. మిగతా వారికి న్యాయం చేయలేదన్నారు. ఉద్యమకారుల్లో కొంతమందికి ఎమ్మెల్యే, ఎంపీ, జడ్పీటీసీ, ఎం పీ టీ సీ, సర్పంచులు లాంటి అవకాశాలు వచ్చాయనీ కానీ , ఇంకా వేలాది మందికి జరగాల్సిన న్యాయం జరగలేదనీ తెలిపారు.

**– అమరుల కోసం ఎక్కువగా కొట్లాడాల్సింది**

పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో తాను మంత్రిగా లేకపోయిన సరే ఎంపీగా, ఎమ్మెల్సీగా కొనసాగి నానని, అప్పుడు అమరవీరుల కుటుంబాలాకు ఇంకో రూపంలోనైనా డబ్బులు ఇవ్వాలని అంతర్గత వేదికల్లో చెప్పాననీ కానీ ,మీకోసం నేను ఇంకా ఎక్కువగా కొట్లాడేది ఉండే అని వెల్లడించారు. అమరవీరులకు, వారి కుటుంబాల ను చేతులెత్తి క్షమాపణ కోరుతున్నానని తెలిపారు. ప్రతి అమరవీరుల కుటుంబానికి కోటి రూపా యలు వచ్చే విధంగా పోరాటం చేస్తానని ప్రమాణం చే శా రు. ఈ ప్రభుత్వం కోటి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నా నని, ఒకవేళ ప్రభుత్వం కోటి రూపాయలు ఇవ్వకపోతే.. ప్రభుత్వాన్ని మార్చి వచ్చే ప్రభుత్వంతో నైనా.. వారికి న్యాయం జరిగేలా చేస్తానని అమరుల పాదాలకు నమస్కరించి చెప్పారు.

**– ప్రజా దర్బార్ లో లిస్ట్**

ఉద్యకారుల లిస్ట్ మొత్తాన్ని ప్రజాదర్బార్ పెట్టుకొని తయారు చేద్దాం అని కవిత చెప్పారు.ఆ ఉద్యమకారులందరికీ పెన్షన్ వచ్చే వరకు విరామం లేకుండా పోరాటం చేస్తానని పేర్కొన్నారు. 33 జిల్లాలు 119 నియోజకవర్గాల్లో 'జనం బాట' పేరుతో జనం కోసం బయలుదేరుతున్నానని వివరించారు." మీరు కూడా వచ్చేయండి. అందరం కలిసి పోరాటం చేద్దాం." అని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తామని హామీ ఇచ్చిందనీ, ఆ హామీ నెరవేరే వరకు ఈ ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచాల్సిందేనన్నారు. అందరు బాగుండాలంటే సామాజిక తెలంగాణ రావాలనీ , ప్రతి ఒక్కరికీ సమానంగా రాజకీయ, ఆర్థిక పరమైన అవకాశాలు దక్కాలనీ చెప్పారు. జాగృతి ఇప్పటికే బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తోందనీ ,వాటిని సాధించుకుంటాం అని వెల్లడించారు.ఎస్సీలు, ఎస్టీల కోసం పోరాటం చేస్తున్నాం అని, మైనార్టీలకు రిజర్వేషన్లు ఉండాలని జాగృతి ఎప్పుడో చెప్పిందనీ పేర్కొన్నారు.అగ్రవర్ణాల్లోని అన్ని వర్గాలకు సరైన ప్రాతినిథ్యం లేదనీ, వైశ్యుల జనాభాకు అనుగుణంగా వారికి ప్రాతినిథ్యం లేదని..అగ్రవర్గాల్లోని అన్ని వర్గాలకు కూడా సమాన అవకాశాలు రావాలనీ చెప్పారు.

**– ప్రభుత్వం పై జంగ్ సైరన్**

జాగృతి లో ఇదివరకు పనిచేసిన వాళ్లను మళ్లీ కలిసి రావాలని ఆహ్వానిస్తున్నానని కవిత అన్నారు. ఇవ్వాళ ఉన్న ప్రభుత్వానికి అసలు తెలంగాణ సోయి లేదనీ, తెలంగాణ తల్లి చేతుల్లోంచి బతుకమ్మను తీసేయటం మన గుండెల్ని మెలి పెట్టినట్లైందనీ పేర్కొన్నారు. మళ్లీ తెలంగాణ తల్లి చేతుల్లోకి బతుకమ్మ వచ్చే వరకు పోరాటం చేద్దాం అన్నారు.తెలంగాణలోని చాలా ప్రాంతాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందనీ, ఈ ప్రాంతంలోని బిడ్డలకే 95 శాతం ఉద్యోగవకాశాలు రావాలని రాష్ట్రపతి ఉత్తర్వులను తెచ్చుకున్నామనీ , కానీ ఈ ప్రభుత్వం ప్రాంతేతరులకు ఉద్యోగాలు ఇస్తోందన్నారు.హర్యానా సహా పక్కరాష్ట్రాల వారికి తెలంగాణలో ఉద్యోగాలు వస్తున్నాయనీ ఆరోపించారు.ఆ అన్యాయాన్ని సహించేది లేదనీ , జాగృతి చూస్తూ ఊరుకోదనీ స్పష్టం చేశారు. తెలంగాణ సోయి లేని ఈ ప్రభుత్వంపై జంగ్ సైరన్ పూరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పోరాటంలో కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.

# నిరుద్యోగులకు ఉపాధి కల్పనకై దృఢ సంకల్పంతో ఉన్నాం

తెలంగాణా, సింగరేణి కాలరీస్ సహకారంతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేఘా జాబ్ మేళా కార్యక్రమాన్ని హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో శనివారం ఉదయం రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్,శాసనసభ్యులు వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి,డి.ఐ. జి ఎల్.ఎస్ చౌహన్, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్.పి నరసింహా, నల్గొండ ఎస్.పి శరత్ చంద్ర పవార్,ఖమ్మం కమిషనర్ సునీల్ దత్ లతో పాటు డిట్ డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి,అడిషనల్ కార్పొరేట్ రిలేషన్ డైరెక్టర్ వంశీదర్ రెడ్డి,సింగరేణి కాలరీస్ ప్రతినిధి చంద్ర తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ హుజుర్నగర్ లో నిర్వహిస్తున్న మేఘా జాబ్ మేళాకు భారీ ఎత్తున నిరుద్యోగులు తరలిరాగా అదే స్థాయిలో 275 పరిశ్రమలు ఉద్యోగ నియామకాల ప్రక్రియ చేపట్టేందుకు తరలి రావడం శుభపరిణామమని ఆయన అభివర్ణించారు. జాబ్ మేళాలో పాల్గొనేందుకు 40 వేల పై చిలుకు అభ్యర్థులు తమ తమ పేర్లు నమోదు చేసుకోవడంతో పెరిగిన సంఖ్యను దృష్టిలో పెట్టుకొని రెండో రోజుకు కొనసాగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అందుకు గాను అల్పాహారం మొదలు బోజనాది సౌకార్యాలను ఏర్పాటు చేశామని ఆయన స్పష్టం చేశారు. పేర్లు నమోదు చేసుకున్న ప్రతిబొక్కరికి ఆయా కంపెనీలు నిర్వహించే ఇంటర్వ్యూలో పాల్గొనేందుకు వెసులుబాటుగా ఉంటుందన్న కోణంలోనే రెండో రోజుకు పొదగించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సమాజానికి సవాల్ గా మారిన నిరుద్యోగ సమస్య నిర్మూలనకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 20 నెలల వ్యవధిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ల సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగంలో 70 వేల నుండి 75 వేల ఉద్యోగాలను భర్తీ చేసామని ఆయన గుర్తుచేశారు.తాజాగా గ్రూప్-1,గ్రూప్-2 ఉద్యోగాల భర్తీ కుడా అందులో భాగమే నన్నారు. పట్టణ ప్రాంత యువతకు సరిసమానంగా గ్రామీణ ప్రాంత యువతీ,యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న దృఢ సంకల్పంతోటే మేఘా జాబ్ మేళా కార్యక్రమాన్ని మారుమూల ప్రాంతం అయిన హుజుర్నగర్ లో నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు.

గోండు గూడెంలో దళిత వాడల్లో బి సి బస్తీల్లో ఉన్న నిరుపేదలతో పాటు మైనారిటీ ఇ. బి.సి ల కళ్ళలో వెలుగులు నింపాలి అన్న సదుద్దేశంతోటే ఎన్ని వ్యయప్రయాసాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో ఈ మేఘా జాబ్ మేళా కార్యక్రమానికి అంకురార్పణ చుట్టామన్నారు. స్థానిక పరిశ్రమలతో పాటు జాతీయ అంతర్జాతీయ స్థాయి పరిశ్రమలతో తానే స్వయంగా సంప్రదించి జాబ్ మేళాలో పాల్గొనేందుకు అంగీకరింప చేశామన్నారు. అర్హులైన వారందరిని ఎంపిక చేయడం తో పాటు జాబ్ మేళా లో హాజరైన వారికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలని ఆయా కంపెనీలకు చెప్పినట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు గాను ప్రస్తుతం ఏర్పాటు చేసిన మేఘా జాబ్ మేళా మొదటి అడుగు మాత్రమే నని, అనుకున్న ఫలితాలు సాధిస్తే మరోసారి కోదాడ కేంద్రంగా మరో మేఘా జాబ్ మేళా ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు.

## విషయ పరిజ్ఞానం

# పెంచుకోవాలి



**వేద న్యూస్, చొప్పదండి రామడుగు :**

తరగతి గదిలో మాస్టర్ చెప్పే పాఠాలే కాకుండా విద్యార్థులు స్వతహాగా ఆలోచించే దిశగా ఎదగాలని స్థానిక ఏఎస్ఐ మనోజ్ కుమార్, మధుసూదన్ పేర్కొన్నారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని శనివారం స్థానిక స్టేషన్లో విద్యార్థులకు ఆయుధాలపై అవగాహన కల్పించారు. నేటి ఆధునిక రక్షణ రంగం మొదలు పెరుగుతున్న టెక్నాలజీ పై ఆసక్తిని పెంచుకోవాలని విద్యార్థులకు ఈ సందర్భంగా సూచన చేశారు. అంతేకాక సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోకిరీల బెడద నుండి షీ టీం ల పనితీరు క్లుప్తంగా వివరించారు.

# మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎండోమెంటు డైరెక్టర్ హరీష్

**వేద న్యూస్, హైదరాబాద్ :**



తెలంగాణ ఎండోమెంటు డైరెక్టర్ గా హరీష్ ఐఏఎస్, బాధ్యతలు స్వీకరించిన (అడిషనల్ చార్జ్) తర్వాత రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను శనివారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో మంత్రి సురేఖ, హరీష్‌కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖకు హరీష్ కృతజ్ఞతలు చెప్పారు.

# ములుగు సర్కిల్ పై జాప్యం..?

కే ఉంటుంది. కానీ కొంతమంది వారి స్వార్థం కోసం కమిటీ సభ్యులను మాటల్లో పెట్టి భూపాలపల్లి సర్కిల్ కు ఎక్కువ పోస్టులు కేటాయించడం వల్ల మళ్లీ ఫైలు మూలకు పడింది. దీంతో యూనియన్లు ఎంట్రీ అయ్యాయి. యూనియన్ల మీటింగ్లు, ఇటు కమిటీ మీటింగ్లో కాకపోవడంతో బైఫర్కేషన్ జరుగుతుందా లేదా అని ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. కమిటీ సభ్యులు అసమర్థతతో బైఫర్కేషన్ జరగడంలో జాప్యం జరుగుతుందని ఉద్యోగులు బహిరంగంగానే చర్చించుకుం టున్నారు. నిర్ణయం తీసుకోవలసిన కమిటీ సభ్యులు ఎలాంటి నిర్ణయం తీసుకోలేక వారు మీరు చెప్పిన మాటలను విని సిఎండి ఇచ్చిన ఆదేశాలను బేకాతర్ చేశారు. నెల రోజుల్లో చేయవలసిన రెండు సర్కిల్ ఏర్పాటు రెండు నెలలు అయినా చేయలేక వారి అసమర్ధతను చాటారు. ఇప్పటికైనా కమిటీ సభ్యులు ఒక నిర్ణయంపై వచ్చి అటు యూనియన్ల నుండి ఇట్టి ఉద్యోగుల నుండి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్ణయం తీసుకొని బై ఫర్ కేషన్ చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. ఇప్పటికే ఆలస్యం జరిగినప్పటికీ మరో వారం రోజులైనా ఈ బై ఫర్ కేషన్ పనులు పూర్తి అయితాయా, కావా, లేక సిఎండి దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

# మహిళా శక్తి దిశగా మరో ముందడుగు

చైర్పర్సన్ బండ్రు శోభారాణి తో కలిసి కొత్తగా నియమితులైన సూపర్వైజర్లను అభినందిస్తూ, "వేల మందితో పోటీ పడి మీరు సాధించిన ఈ కొలువులు మీ కష్టానికి ప్రతిఫలం. మీ నిరీక్షలు ఫలించాయి, మీ ఉద్యోగ కలలను రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నెరవేర్చింది," అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖకు తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. అంగన్వాడీ వ్యవస్థ మహిళా శక్తికి ప్రతీకగా నిలుస్తోందని ఆమె అన్నారు. "ఐసిడిఎస్ సేవలకు ఈ దేశంలో ఇందిరా గాంధీ ప్రాణం పోశారు. మహిళలకు గౌరవం, చిన్నారులకు సంరక్షణ కలగాలని ఆమె ప్రారంభించిన అంగన్వాడీ సేవలు తెలంగాణ నేల నుంచే బీజం వేశాయి. 1970లో మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఈ సేవలు దేశవ్యాప్తంగా విస్తరించాయి. అంగన్వాడీ హెల్పర్ నుంచి మహిళా శాఖ సెక్రటరీ వరకు ఉన్న పదవులన్నీ ఇందిరా గాంధీ చలువే. ప్రతి మహిళ ఆమెకు రుణపడి ఉండాలి" అని సీతక్క పేర్కొన్నారు. కొత్తగా నియమితులైన సూపర్వైజర్లకు మార్గదర్శనం చేస్తూ సీతక్క, "మీ వృత్తి ధర్మం ప్రజల ఆశలు, అవసరాలకు తగినట్టుగా ఉండాలి. ఒక్కో సూపర్వైజర్ కింద 25 అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యత ఉంటుంది. ఎక్కడా చిన్న లోపం లేకుండా ఆ కేంద్రాలను పర్యవేక్షించాలి. పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది," అని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలను పౌష్టికాహారానికి మాత్రమే పరిమితం చేయకుండా చిన్నారులకు ప్రాథమిక విద్యను అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు. "అమ్మ ఆప్యాయతకు నిలయాలుగా అంగన్వాడీ కేంద్రాలు మారుతున్నాయి. చిన్నారుల కోసం 57 రకాల ఆటవస్తువులు, యూనిఫాంలు అందిస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ. మన దేశ భవిష్యత్తు అంగన్వాడీ కేంద్రాల్లోనే ఉంది. కాబట్టి ప్రతి సూపర్వైజర్ తన వృత్తి ధర్మాన్ని నిబద్ధతతో పాటించాలి," అని ఆమె సూచించారు. తెలంగాణలో పోషకాహార లోపాన్ని నిర్మూలించడంలో సూపర్వైజర్లు కీలక పాత్ర పోషించాలంటూ మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. "అంగన్వాడీ చిన్నారుల పట్ల కేవలం సానుభూతి కాకుండా సహానుభూతి అవసరం. అంగన్వాడీ సిబ్బందికి ఎన్నో ప్రయోజనాలు కల్పిస్తున్నాం. త్వరలో 14 వేల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల నియామకం చేపట్టబోతున్నాం" అని తెలిపారు.

# దళితుల ఆత్మగౌరవ పోరాటం చేపడతాం

నమోదు చేయడం లేదు..?ఎన్నో కేసులను సుమోటోగా స్వీకరిస్తున్న పోలీసు వ్యవస్థకు , న్యాయవ్యవస్థకు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి కనిపించడం లేదా అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు.

హనుమకొండ హరిత కాకతీయ హోటల్‌లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ "సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందని అన్నారు. ఈ దాడి జరిగి నేటికి 19 రోజుల గడుస్తున్నా ఇప్పటికీ కేసు నమోదు చేయకపోవడం దారుణమని అన్నారు. జస్టిస్ గవాయ్ స్థానంలో ఉన్నత కులాలకు చెందిన జడ్జీ ఉంటే కేసు నమోదు చేయడంలో ఇలా నిర్లక్ష్యం చేసి ఉండే వారా? అని ప్రశ్నించారు. రామ మందిరం కేసు విషయంలో అప్పటి జడ్జిలు రాముడు అయోధ్యలో పుట్టాడని మీకేమైనా ఆధారాలు ఉన్నాయ అని ప్రశ్నించిన ఆ జడ్జిల మీద అప్పుడు దాడి చెయ్యలేదు ఎందుకు ? ఎందుకంటే ఆ ప్రశ్నించిన జడ్జీలు అగ్రకులాలు కాబట్టి వారిపై దాడి జరగలేదు కానీ సీజే గవాయి ఒక దళితుడు కాబట్టి దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే జస్టిస్ బిఆర్ గవాయ్ మీద జరిగిన దాడి దళితులపైన జరిగిన దాడిగా చూస్తున్నామని అన్నారు.దళితులు ఎంత ఉన్నత స్థానానికి కష్టపడి ఎదిగినా కుల రక్కసి వెంటాడుతుందని అన్నారు.అందుకే గవాయిపై జరిగిన దాడి ఘటనను నిరసిస్తూ జాతీయ స్థాయిలో దళితుల ఆత్మగౌరవ పోరాటం చేపడుతున్నామని అన్నారు. గవాయ్ పైన జరిగిన దాడి వల్ల దేశంలో ఉన్న దళితుల హృదయాలు తీవ్ర ఆవేదనకు గురయ్యాయని అన్నారు.కానీ 19 రోజులుగా ఎదురు చూస్తున్నా నేటికీ న్యాయం జరగలేదని అన్నారు. కనుకనే ఉద్యమానికి పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. తక్షణమే దాడి ఘటన మీద కేసు నమోదు చేయాలి.నిందితుడిని అరెస్టు చేసి జైలులో పెట్టాలి.అలాగే ఈ ఘటన మీద సుప్రీం కోర్టు రిటైర్డు జడ్జీ చేత విచారణ జరిపించి దీని వెనుక ఉన్న శక్తులను గుర్తించాలి.ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా సహించేది లేదని అన్నారు.చీఫ్ జస్టిస్ గవాయి పై దాడి విషయంలో న్యాయాన్ని కోరుతూ నవంబర్ 1 న లక్షలాది మందితో ఛలో హైదరాబాద్ పేరుతో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తామని, ఈ ర్యాలీలో ఆత్మగౌరవంతో జీవించాలని కోరుకునే దళిత ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కందుకూరి సోమన్న మాదిగ జిల్లా ఇన్చార్జ్, గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి, అక్కెనకుంట వెంకటస్వామి మాదిగ ఎమ్మెస్ పి జిల్లా సీనియర్ నాయకులు, చాతల శివ మాదిగ మాదిగ యువసేన నాయకులు, బొక్కల నారాయణ మాదిగ ఎమ్మెస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి, మంద వర్ధన్ మాదిగ ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా ఇన్చార్జ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొక్క రాజేష్ మాదిగ, అడ్డూరి అనిల్ మాదిగ ,తదితరులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుంది

ఓటు వేయాలని ప్రజలను అడుగుతున్నాం" అని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే తమ గెలుపుకు ప్రామాణికం అవుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించబోతోందని, ప్రజలు తమకు బ్రహ్మాండమైన మెజారిటీ ఇవ్వబోతున్నారని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. అభివృద్ధి అజెండాతోనే తమ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని ఆయన తెలిపారు.

# ఆధార్ లింక్ చేయకపోతే జీతాలు నిలిపివేత..!

**వేద న్యూస్, హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్రంలోని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల అక్టోబరు నెల జీతాల చెల్లింపుపై తెలంగాణ ప్రభుత్వం శనివారం కీలక ఉత్తర్వులు విడుదల చేసింది. ఆధార్ వివరాలను లింక్ చేయని ఉద్యోగులకు జీతం చెల్లించరాదని ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. పోర్టల్‌లో తమ ఆధార్ వివరాలను అప్‌డేట్ చేయకపోతే అక్టోబరు జీతం నిలిపివేయబడుతుందని ప్రభుత్వం హెచ్చరించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పష్టం చేసిన ఈ నిబంధన కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ వర్తిస్తుంది. అక్టోబరు 25వ తేదీ అర్ధరాత్రి లోపు ఆధార్ అప్‌డేట్ చేయడం తప్పనిసరి అని ప్రభుత్వం తేల్చిచెప్పింది. ట్రెజరీ, వర్క్స్ అకౌంట్స్, పే అండ్ అకౌంట్స్, ప్రభుత్వ శాఖలు, యూనివర్సిటీలు, కార్పొరేషన్లు, సొసైటీలు సహా అన్ని విభాగాలు ఈ ఆదేశాలను తప్పక పాటించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆధార్ లింక్ చేయని వారి అక్టోబరు జీతాలు నిలిపివేయాలని ఆదేశిస్తూ, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా ఈ సర్క్యులర్‌పై సంతకం చేశారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించే అధికారులపై తీవ్రంగా వ్యవహరిస్తామని తెలంగాణ ప్రభుత్వం హెచ్చరిక జారీ చేసింది.

# ఏసీబీ వలలో కోఆపరేటివ్ జిల్లా అధికారి

**వేద న్యూస్, మంచిర్యాల :**



మంచిర్యాల జిల్లాలో ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) అధికారుల దాడులు అవినీతి అధికారుల గుండెల్లో వణుకు పుట్టిస్తున్నాయి. శనివారం మంచిర్యాల జిల్లా సహకార శాఖ అధికారి రాథోడ్ బిక్కు నాయక్ పట్టణంలోని తన నివాసం వద్ద రూ.2 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఏసీబీ ఆదిలాబాద్ ఏఎస్పీ మధు తెలిపిన వివరాల ప్రకారం, రాథోడ్ బిక్కు నాయక్ ఆసిఫాబాద్ సహకార జిల్లా ఇన్‌చార్జి అధికారిగా పని చేస్తున్న సమయంలో అక్కడ గత సంవత్సరం నవంబర్‌లో సస్పెండ్ అయిన ఒక ఉద్యోగికి సంబంధించి ఈ లంచం డిమాండ్ చేశారు. సదరు ఉద్యోగికి పెరిగిన వేతనాలు మంజూరు చేయడానికి, సస్పెన్షన్‌ను ఎత్తివేయడం కోసం బిక్కు నాయక్ మొత్తం రూ.7 లక్షలను లంచంగా డిమాండ్ చేశారు. ఈ మొత్తం డీల్‌లో భాగంగా, మొదటి విడతగా రూ. 2 లక్షలు తీసుకుంటుండగా, ఏసీబీ అధికారులు శనివారం ఉదయం ఆయనను పట్టుకున్నారు. అనంతరం మంచిర్యాల జిల్లా నస్పూర్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లోని జిల్లా సహకార అధికారి కార్యాలయంలో విచారణ చేపట్టారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా పనుల కోసం లంచం డిమాండ్ చేస్తే వెంటనే 1064 లేదా 9154388963 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఏసీబీ అధికారులు ప్రజలను కోరారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వేద న్యూస్, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఐదు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడతాయని, కొన్ని చోట్ల భారీ వర్షాలు నమోదయ్యే సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపింది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, అక్టోబర్ 26న ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి సహా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడనున్నాయి. అక్టోబర్ 27 నుంచి వర్షాల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది.

# దౌర్జన్యంగా ఇంటి ముందు గద్దె తొలగింపు..!

## – ముందస్తు సమాచారం ఇవ్వకుండా తొలగించారని ఆరోపణ



**వేద న్యూస్, చొప్పదండి :**

చొప్పదండి పట్టణంలోని 10వ వార్డ్, మున్సిపాలిటీ కార్యాలయం వెనకాల ఉన్న చిన్న గల్లీలో ముందస్తు సమాచారం ఇవ్వకుండా తమ ఇంటి ముందు ఉన్న గద్దె తొలగింపు పై ఆ ఇంటి యజమాని లబో దిబోమంటూ బోరున విలపిస్తున్నారు. ముందస్తుగా ఎలాంటి సమాచారం లేకుండా తొలగింపు పై అనుమానాలు ఉన్నట్లు ఇంటి యజమాని బాధితురాలు చల్ల సంధ్యారాణి మధు లు చెప్తున్నారు. వారి ఇంటి కి సంబంధించిన గోడలను కూలగొట్టిన మున్సిపాలిటీ టౌన్ ప్లాన్ అధికారి, కాంట్రాక్టర్ అతని సొంత లబ్ధి కోసం మున్సిపల్ అధికారులతో కుమ్మక్కై ఇలాంటి చర్యలు తీసుకున్నారని వారు ఆరోపిస్తున్నారు.

# రెవెన్యూ అధికారుల విచారణ

- తమ సమస్య పరిష్కారానికి తుది దశ
- తనుగుల గ్రామ దళిత కాలనీ వాసులు వెల్లడి
- తొందరగా కాలనీ పేరు మీద పట్టా చేయాలాని రిక్వెస్ట్



**వేద న్యూస్, జమ్మికుంట:**

ధరణి రాకతో దళితుల భూమి అక్రమానికి గురి కాగా, అలుపెరుగక గత రెండు సంవత్సరాల నుండి పోరాడుతున్నామని తనుగుల గ్రామ దళిత కాలనీ వాసులు వెల్లడించారు. తమ పోరాటం దాదాపు తుదకు చేరినట్టేనని, సమస్యకు పరిష్కారం చివరికి చేరిందని వారు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా అంబాల రజనీకాంత్ మీడియాతో మాట్లాడుతూ.. ధరణి రాకతో సర్వేనెంబర్ 169/ఏ లో ఉన్న 2.31 గుంటల తమ ఇడ్ల స్థలాల భూమిని అప్పటి బీ ఆర్ ఎస్ నాయకుల ప్రోత్భలంతో తమ గ్రామానికి చెందిన నిమ్మకాయల నర్సయ్య కు అక్రమంగా పట్టా చేయించారన్నారు. దీనిని తాము గమనించి,ఈ సమస్య పరిష్కారానికి అప్పటి నుండి ఇప్పటికి వరకు అలుపెరుగక పోరాడుతూనే.. ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అంతలోనే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం లోకి వచ్చి, భూ భారతి పోర్టల్ ను ప్రవేశ ప్రవేశపెట్టారన్నారు. అందులోనే సాదాబై నామాల పరిష్కారం కూడా భూభారతిలో పరిష్కారం చేస్తామని చెప్పడంతో తమకెంతో.. ఉత్సాహం వచ్చిందన్నారు.దాంతో తాము తమ భూ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తే, జమ్మికుంట మండల ఎమ్మార్వో వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మోకపై గి రిధావర్ వచ్చి విచారణ చేశారన్నారు. కాగా దినిని బట్టి చూస్తే దాదాపు ఈ సమస్య తుదకు చేరినట్టేనని అన్నారు. ఇంకా తొందరగా,తమ కాలనీ పేరు మీద ఆ ఆ ఇండ్ల స్థలాల భూమిని పట్టా చేయాలాని ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

# డీసీపీ చైతన్య పై కత్తితో దాడి..!

## – ఆత్మరక్షణ కోసం దొంగలపై కాల్పులు జరిపిన డీసీపీ చైతన్య

**వేద న్యూస్, హైదరాబాద్ :**

తెలంగాణ రాజధాని హైదరాబాద్ నగరంలో శనివారం సాయంత్రం కాల్పుల కలకలం రేగింది. నగరంలోని చాదర్‌ఘాట్ ప్రాంతంలో ఇద్దరు సెల్ ఫోన్ దొంగలపై సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ స్వయంగా కాల్పులు జరిపారు. దొంగలు తనపై కత్తితో దాడికి ప్రయత్నించడంతో, ఆయన ఆత్మరక్షణ కోసం తన సర్వీస్ రివాల్వర్‌ను ఉపయోగించాల్సి వచ్చింది. వివరాల్లోకి వెళితే, డీసీపీ చైతన్య కుమార్ నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సమావేశం ముగించుకుని తిరిగి తన కార్యాలయానికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. చాదర్‌ఘాట్ విక్టరీ ప్లే గ్రౌండ్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు ఒకరి నుంచి సెల్‌ఫోన్ లాక్కొని పారిపోవడాన్ని ఆయన గమనించారు. వెంటనే అప్రమత్తమైన డీసీపీ, తన గన్‌మెన్‌తో కలిసి వారిని పట్టుకునేందుకు ప్రయత్నించారు.

ఈ క్రమంలో దొంగల్లో ఒకరు డీసీపీపై కత్తితో దాడికి ప్రయత్నించారు. తోపులాటలో డీసీపీ కిందపడిపోగా, ఇద్దరు దొంగలు పారిపోయేందుకు ప్రయత్నించారు. దీంతో డీసీపీ వారిపై మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒక దొంగకు ఛాతీ, వెన్ను భాగంలో గాయాలయ్యాయి. గాయపడిన దొంగ పారిపోయే ప్రయత్నంలో విక్టోరియా భవనం పైనుంచి దూకడంతో తీవ్ర గాయాల్కె కదల్లేని స్థితిలో పోలీసులకు పట్టుబడ్డాడు. పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని చికిత్స కోసం బంజారాహిల్స్ ఆసుపత్రికి తరలించారు. మరో దొంగ అక్కడి నుంచి పరారయ్యాడు. స్వల్పంగా గాయపడిన డీసీపీ



సాయి చైతన్యకు మలక్ పేట ఆసుపత్రిలో చికిత్స అందించారు. విధి నిర్వహణలో డీసీపీ చూపిన చొరవ, ధైర్యాన్ని పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# మంత్రులకు మానవత్వం లేదు..!

**వేద న్యూస్, హైదరాబాద్ :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ర్యాలీపై తీవ్ర విమర్శలు చేశారు. వ్యభిచార గృహం నడిపించి అరెస్టయిన అఖిల్ యాదవ్ అనే వ్యక్తి కాంగ్రెస్ అభ్యర్థి ర్యాలీలో పాల్గొన్నాడని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, "కత్తులు, కటారులు పట్టుకొని డ్యాన్సులు చేస్తూ పోతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో వీళ్ళకా మీరు ఓట్లు వేయాల్సింది?" అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మంత్రుల వ్యవహార శైలిపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకుల పాఠశాలలో శ్రీవర్షిత అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకుని చనిపోతే, ఆమె కుటుంబానికి పాడి కౌశిక్ రెడ్డి అండగా నిలిచారు. కానీ మాగంటి సునీత తన భర్తను గుర్తు చేసుకొని ఏడిస్తే, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు అవహేళన చేశారని, వారికి మానవత్వం లేదని ఆయన మండిపడ్డారు. గత రెండు ఏండ్లలో గురుకులాల్లో 110 మంది విద్యార్థులు చనిపోయినా, పాలనను గాలికి వదిలేసి మంత్రులు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కందిరీగల్లా తిరుగుతున్నారని విమర్శించారు. పొన్నం ప్రభాకర్ తన సొంత నియోజకవర్గం హుస్నాబాద్‌లో శ్రీవర్షిత చనిపోతే ఎందుకు అక్కడికి వెళ్ళలేదని ఆర్ఎస్పీ నిలదీశారు.




**– పిల్లలకు అన్యాయం జరిగినా పట్టదా?**

మంత్రి సీతక్క శాఖ పరిధిలో ఉన్న సైదాబాద్ జువైనల్ హోంలో 10 మంది పిల్లలపై అక్కడి ప్రిన్సిపాల్ లైంగిక దాడి చేసినా, మంత్రి సీతక్క సంఘటన స్థలానికి వెళ్లలేదని, బాధితులను పరామర్శించలేదని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. కానీ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓట్ల కోసం బోరబండ, షేక్ పేట్ ప్రాంతాల్లో తిరుగుతుందని ఆరోపించారు. ఈ ప్రభుత్వంలో పిల్లలకు అన్యాయం జరిగి ఎటుపోయినా పర్వాలేదు, ఓట్లు మాత్రమే కావాలి అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు అని ఆర్ఎస్పీ తీవ్రంగా మండిపడ్డారు.

**– మైనారిటీ వాయిస్ అంటున్న ఒవైసీబ్రదర్స్ వైఖరిపై ఆగ్రహం**

మైనారిటీ నేతల వైఖరిపైనా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసదుద్దీన్, అక్బరుద్దీన్ సోదరులు మేము మైనారిటీ వాయిస్ అంటారు. కానీ ముస్లిం మైనారిటీ ఐఏఎస్ అధికారి రిజ్వీ మీద రేవంత్ రెడ్డి, జూపల్లి కృష్ణారెడ్డి నింద మోపుతున్నా నోరు తెరిచి మాట్లాడటం లేదని విమర్శించారు. జూపల్లి కృష్ణారావు రిజ్వీపై చర్య తీసుకోవాలని చీఫ్ సెక్రటరీకి లేఖ రాసినా, ఒవైసీ సోదరులు దీనిపై స్పందించకుండా పోయి రేవంత్ రెడ్డితో చెట్టపట్టాలు వేసుకొని తిరుగుతున్నారు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073